మురిసిన మువ్వన్నెల జెండా


జిల్లా కేంద్రంలో ప్రభాత భేరీలో పాల్గొన్న పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు

సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రంలో పంద్రాగస్టు వేడుకలు మిన్నంటాయి. వాడవాడలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. 76వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని జరిపిన వజ్రోత్సవాల్లో జాతీయ భావం మిన్నంటింది. మంగళవారం సిరిసిల్ల గాంధీచౌక్ వద్ద, మున్సిపల్ కార్యాలయాలపై చైర్‌పర్సన్ జిందం కళ పతకావిష్కరణ గావించారు. అలాగే డీఈవో రమేశ్, డీఎంఅండ్‌హెచ్‌వో సుమన్ మోహన్‌రావు, డీటీవో కొండల్‌రావు, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మురళీధర్‌రావు, డీడబ్ల్యూవో లక్ష్మీరాజం, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎండీ రామకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, ఆర్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ గడ్డం నర్సయ్య వారి కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు.

పార్టీ కార్యాలయాల వద్ద..

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద డీసీసీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ జెండా ఆవిష్కరించగా, రాష్ట్ర నాయకుడు నాగుల సత్యనారాయణగౌడ్ హాజరయ్యారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీ, పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, సంగీతం శ్రీనివాస్, నాగుల శ్రీనివాస్ ఆయా పార్టీల కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించారు. కార్మిక భవనంలో సామల మల్లేశం, గుంటి వేణు, సీపీఎం కార్యదర్శి మూషం రమేశ్, జిల్లా అధికార ప్రతినిధి అన్నల్‌దాస్ వేణు, రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కూర అంజిరెడ్డి, పౌర సంక్షేమ సమితి కార్యాలయంలో బియంకార్ శ్రీనివాస్, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు అక్కెనపల్లి భాస్కర్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్, సామాజిక సమరసత వేదిక కన్వీనర్ మోర శ్రీనివాస్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు.


సిరిసిల్లటౌన్:గాంధీచౌక్‌లో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వేడుకలు

సిరిసిల్లఅర్బన్: సర్దాపూర్‌లోని 17వ పోలీస్ బెటాలియన్‌లో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ పార్థసారథి జాతీయ పతాకావిష్కరణ చేశారు. కౌన్సిలర్లు పోచవేణి సత్య, పాతూరి రాజిరెడ్డి, బుర్ర లక్ష్మి, బోల్గం నాగరాజ్‌గౌడ్, కల్లూరి లత, ఒగ్గు ఉమ, చెన్నమనేని కీర్తి, ప్యాక్స్ అధ్యక్షుడు జీల కిషన్, సిరిసిల ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ వెంకటరమణారావు, డైరెక్టర్లు, ఏఈవోలు సుచరిత, సాయి వైష్ణవి పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండల పరిషత్‌లో ఎంపీపీ పిల్లి రేణుక, తహసీల్ కార్యాలయంలో జయంత్‌కుమార్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రమాకాంత్, సర్కిల్ కార్యాలయంలో సీఐ శశిధర్‌రెడ్డి, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ ఎంపీఆర్ చంద్రశేఖర్, ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీ కార్యాలయంలో జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, సింగిల్‌విండో కార్యాలయంలో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, సెస్ కార్యాలయంలో సెస్ డైరెక్టర్ కృష్ణహరి, డిగ్రీ కళాశాలలో ఇన్‌చార్జి అనిల్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎంపీడీవో చిరంజీవి, ఏపీవో కొమురయ్య, ఏపీఎం మల్లేశం పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ వెంకటరమణారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. రెవెన్యూ కార్యాలయంపై తహసీల్దార్ జావెద్ అహ్మద్, పోలీస్‌స్టేషన్, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలు, రాజకీయ పార్టీల కార్యాలయాలు, కులసంఘాల ఎదుట జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

ముస్తాబాద్: మండల పరిషత్‌లో ఎంపీపీ శరత్‌రావు, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ గణేశ్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై శేఖర్, సెస్ కార్యాలయంలో డైరెక్టర్ అంజిరెడ్డి, ముస్తాబాద్ సింగిల్‌విండోలో చైర్మన్ రాజేందర్‌రెడ్డి, పోతుగల్‌లో చైర్మన్ తన్నీరు బాపురావు జాతీయ జెండా ఆవిష్కరించారు. తెలంగాణచౌక్‌లో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సురేందర్‌రావు, బాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, బీజేపీ పట్టణాధ్యక్షుడు మహేందర్, కళాశాల ప్రిన్సిపల్ దేవయ్య, సర్పంచ్ సుమతి, గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు.


బహుమతి అందజేస్తున్న జడ్జిలు సట్టు రవీందర్, జ్యోతిర్మయి

గంభీరావుపేట: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వంగ కరుణ, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ భూపతి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై మహేశ్, స్థానిక గాంధీచౌక్‌లో సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు జాతీయ జెండా ఆవిష్కరించారు.

తంగళ్లపల్లి: మండలంలో మంగళవారం 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పడిగెల మానస జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీడీవో పి.లచ్చాలు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మాలోత్ భూలా, తహశీల్దార్ కార్యలయంలో తహసీల్దార్ ఉమారాణి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

వేములవాడ: రాజన్న ఆలయంపై ఈవో కృష్ణప్రసాద్, కోర్టులో జడ్జిలు సట్టు రవీందర్, జ్యోతిర్మయి జెండా ఆవిష్కరించగా, మున్సిపాలిటీలో చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ నాగేంద్రచారి, సీఐ కార్యాలయాల్లో సీఐలు కరుణాకర్, కృష్ణకుమార్, మున్నూరుకాపు సత్రంలో అధ్యక్షుడు కొండ దేవయ్య, కాంగ్రెస్ కార్యాలయంలో సాగారం వెంకటస్వామి, తెలంగాణ చౌక్‌లో బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పుల్కం రాజు జాతీయ జెండా ఆవిష్కరించారు.

వేములవాడఅర్బన్: వేములవాడ తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మహేశ్, మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ బూర వజ్రమ్మ జెండాను ఎగురవేశారు. పీఏసీఎస్ ముందు చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి జెండాను ఎగురవేశారు. నందికమాన్ వద్ద వైఎస్సార్‌టీపీ పార్టీ కార్యాలయం ఎదుట జిల్లా అధ్యక్షుడు చొక్కల రాము జెండాను ఎగురవేశారు.


సిరిసిల్లటౌన్: గాంధీచౌక్‌లో జెండా వేడుకల్లో చైర్‌పర్సన్ జిందం కళ

వేములవాడరూరల్: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బండ మల్లేశంయాదవ్, తహసీల్ ఆఫీస్‌లో తహసీల్దార్ సుజాత, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ మారుతి జెండా ఎగురవేశారు.

రుద్రంగి: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గంగం స్వరూపారాణి, తహసీల్ ఆఫీస్‌లో డిప్యూటీ తహసీల్దార్ మల్లయ్య, పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్ బాపురెడ్డి, రుద్రంగి గ్రామ పంచాయితీలో సర్పంచ్ తర్రె ప్రభలత జెండాను ఆవిష్కరించారు.

చందుర్తి: తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ సీహెచ్ శ్రీనివాస్, మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీపీ బైరగోని లావణ్య, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సిరిసిల్ల అశోక్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి సంపత్, సింగిల్‌విండో కార్యాలయంలో తిప్పని శ్రీనివాస్, పశువైద్యశాలలో వైద్యాధికారి నితీన్‌కుమార్, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ప్రేమలత జాతీయ జెండాలను ఎగురు వేశారు.

బోయినపల్లి: మండల పరిషత్‌లో వైస్‌ఎంపీపీ నాగయ్య జెండా ఆవిష్కరించగా, జెడ్పీటీసీ కత్తెరపాక ఉమ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మార్కెట్ యార్డులో ఏఎంసీ చైర్మన్ లెంకల సత్యనారాయణరెడ్డి, తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ పుష్పలత, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై మామిడి మహేందర్, సెస్ డైరెక్టర్ కొట్టెపెల్లి సుధాకర్, ఎంఈవో శ్రీనివాసదీక్షిత్, ఎస్‌పీఎం స్వామి, సర్పంచ్ లతశ్రీ, బీఆర్‌ఎస్ మండల టీఆర్‌ఎస్ అధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య జెండాను ఆవిష్కరించారు.


వేములవాడ: రాజన్న గుడిపై జాతీయపతాకాన్ని ఎగురువేస్తున్న ఈవో కృష్ణప్రసాద్


వేములవాడఅర్బన్ జెండా ఆవిష్కరిస్తున్న వైఎస్‌ఆర్‌టీపీ జిల్లా అధ్యక్షుడు రాము

కోనరావుపేట: తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఉమాశంకర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ చంద్రయ్య, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ఆంజనేయులు, ఆరోగ్య కేంద్రంలో వేణుమాధవ్, జీపీ కార్యాలయంలో సర్పంచ్ పోకల రేఖ, సెస్ కార్యాలయంలో వైస్ చైర్మన్ తిరుపతి, అంబేడ్కర్ సంఘం బండి బాబు, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద రమేశ్‌రెడ్డి, కోనరావుపేట, కొలనూర్ సింగిల్‌విండో కార్యాలయాల్లో బండ నర్సయ్య, సంకినేని రాంమోహన్‌రావు జెండా ఆవిష్కరించారు.


సిరిసిల్లఅర్బన్: పోలీస్ బెటాలియన్‌లో జెండా ఎగురవేస్తున్న అసిస్టెంట్ కమాండెంట్


ఎల్లారెడ్డిపేట: జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ


వేములవాడ: మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి


వేములవాడరూరల్: మండల పరిషత్‌లో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ మల్లేశం


రుద్రంగి: జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ


బోయినపల్లి: ఎంపీడీవో కార్యాలయంలో..


కోనరావుపేటలో ఎంపీపీ చంద్రయ్య


తంగళ్లపల్లిలో జెండావందనం


వేములవాడఅర్బన్: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్


వీర్నపల్లిలో..


చందుర్తిలో..


ముస్తాబాద్: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ శరత్‌రావు

ఆలయ నిర్మాణానికి చెక్కు అందజేత


చెక్కు అందజేస్తున్న ఎంపీపీ చంద్రయ్య

కోనరావుపేట: మండలంలోని ధర్మారంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్మించే మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి మండల పరిషత్ నిధుల నుంచి నిధుల నుంచి రూ.2.40 లక్షల చెక్కును ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్యగౌడ్ మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గున్నాల అరుణ, యాదవ సంఘం అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ ఆసరి మహేశ్, నాయకులు ఆసరి ఎల్లయ్య, అంజయ్య, ఊరడి కుంటయ్య, ముడికె మల్లయ్య, గంగుల ప్రశాంత్, జాప రాములు, బీఆర్‌ఎస్ నాయకులు శ్రీకాంత్, రాజు, పొన్నం పర్శరాములు, బొడ్డు చంద్రయ్య పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా బాధ్యతలు


మహేశ్

వేములవాడఅర్బన్: వేములవాడ అర్బన్ తహసీల్దార్‌గా మహేశ్ మంగళవారం బా ధ్యతలు చేపట్టారు. వేములవాడ తహసీల్దార్ రాజుకు డి ప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి రావడంతో హుజూరాబాద్ ఆర్డీవోగా వెళ్లారు. తహసీల్దార్‌కు సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

బహుమతులు అందజేత


బహుమతులు అందజేస్తున్న గోలి మోహన్

వేములవాడ: పట్టణంలోని భగవంతరావునగర్‌లో జరిగిన వేడుకల్లో ఆధ్యాగోలి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మోహన్‌గోలి పాల్గొని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ముప్పిడి సునంద, వార్డు ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

అలరించిన ప్రదర్శనలు

సిరిసిల్లటౌన్/గంభీరావుపేట/వేములవాడ/ఎల్లారెడ్డిపేట/రుద్రంగి: పంద్రాగష్టును పురస్కరించుకుని విద్యార్థులు ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు జాతీయ నేతల వేషధారణలతో ర్యాలీలు చేపట్టారు. భిన్నత్వంలో ఏకత్వం ప్రదర్శిస్తూ దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజల వేషధారణలు, జాతీయ నాయకులు రూపాల్లో ఆకర్షణగా నిలిచారు. ఎల్లారెడ్డిపేటలో సిరిసిల్ల-కామారెడ్డి ప్రధాన రహదారిపై చేసిన చిన్నారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. అలాగే పలు పాఠశాలల్లో విద్యార్థులు చేసిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.


గంభీరావుపేట: మహనీయుల వేషధారణలో చిన్నారులు


గంభీరావుపేట: నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు


సిరిసిల్లటౌన్: పంద్రాగష్టులో వేడుకల్లో..

పాఠశాలలకు దాతల చేయూత

ఎల్లారెడ్డిపేట: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు దాతలు చేయూతగా నిలిచారు. దుమాలలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో కదిరె భాస్కర్ రూ.15 వేల వ్యయంతో గ్రీన్‌బోర్డులను అందించారు. నారాయణపూర్‌లోని ప్రాథమిక, జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రెడ్డిమిత్ర సంఘం ఆధ్వర్యంలో ప్రతిభ పురస్కారాలు అందించారు. పదో తరగతిలో టాపర్‌గా నిలిచిన విద్యార్థిని రిషితకు సామాజిక కార్యకర్త నిమ్మ నారాయణరెడ్డి, నలిమెల సత్యం ప్రోత్సాహక ఆర్థికసాయం అందించారు. రాచర్లబొప్పాపూర్ జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు పోచంపల్లి భానుశ్రీ, శరణ్య లైబ్రరీ బీరువా కోసం రూ.6 వేలు అందించారు. సర్పంచ్ బాల్‌రెడ్డి 470 మంది విద్యార్థులకు ప్లేట్లు, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.

ఆర్వో వాటర్ ప్లాంట్..

సిరిసిల్లఅర్బన్: ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా సిరిసిల్ల మున్సిపల్ పరిధి చిన్నబోనాలలోని ప్రభుత్వ పాఠశాలకు స్థానిక 10వ వార్డు కౌన్సిలర్ బోల్గం నాగరాజ్‌గౌడ్ ఆర్వో వాటర్ ప్లాంట్‌ని మంగళవారం అంకితం చేశారు. రూ.50 వేల సొంత ఖర్చుతో పాఠశాలలో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి మంగళవారం ప్రారంభించారు.


సామగ్రి అందజేస్తున్న పూర్వ విద్యార్థి

ఆయన మాట్లాడుతూ మన ఊరు మన బడిలో భాగంగా చిన్న బోనాలలోని పాఠశాలను ఎంపిక చేసి వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని మంత్రి కేటీఆర్‌ని కోరారు.

పాఠశాలకు సామగ్రి అందజేత

కోనరావుపేట: మండలం వట్టిమల్ల ప్రాథమిక పాఠశాలకు పూర్వ విద్యార్థి ముచ్చర్ల మల్లేశం రూ.30 వేల విలువైన ఆంప్లిఫైర్, మౌత్‌సెట్ అందజేశారు. సర్పంచ్ స్వప్న, ఉపసర్పంచ్ పుంగంగౌడ్, యూత్ అధ్యక్షుడు జెట్టి మహేందర్ పాల్గొన్నారు. ధర్మారం ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో 10 జీపీఏ సాధించిన పిట్టల అనూషకు పూర్వ విద్యార్థి మంజుల రూ.10 వేలు ప్రభాకర్ టీచర్ జ్ఞాపకార్థం సర్పంచ్ గున్నాల అరుణ చేతులమీదుగా అందజేశారు. గ్రామానికి చెందిన లక్ష్మీరాజం కుమారుడు వెంకటేశ్వర్లు రూ.1500 అందజేశారు.

ముస్తఫానగర్ వాసికి ప్రతిభా పురస్కారం


పురస్కారం అందుకుంటున్న అజారొద్దీన్

గంభీరావుపేట: గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామానికి చెందిన మహ్మద్ అజారొద్దీన్ కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాలెడ్జ్ సెంటర్ ఫుల్ టైం మెంటర్‌గా పనిచేస్తున్నారు. పంద్రాగస్టు సందర్భంగా ప్రభుత్వం ఉద్యోగులకు అందించే ప్రతిభా పురస్కారాన్ని కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా మంగళవారం అందుకున్నారు. పలువురు గ్రామస్తులు అజారొద్దీన్‌ను అభినందించారు.

భీమ్ పురస్కారాలు అందజేత

ఎల్లారెడ్డిపేట: స్థానిక జెడ్పీహెచ్‌ఎస్ పది జీపీఏలు సాధించి, ట్రిపుల్ ఐటీకి ఎంపికై న విద్యార్థుల తోపాటు ప్రధానోపాధ్యాయుడు దబ్బెడ హన్మాండ్లుకు మంగళవారం భీమ్ యువత ఆధ్వర్యంలో పురస్కారాలను అందజేశారు. భీమ్ యువత ప్రతినిధి గడ్డం జితేందర్, సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఎంపీటీసీ పందిర్ల నాగరాణి, ఉప సర్పంచ్ ఒగ్గు రజిత, భీమ్ యవత ప్రతినిధులు చెన్నయ్య, శంకర్, దాసు, వెంకటేశ్, విజయ్, అరుణ్, సందీప్, జాను, రాకేశ్ పాల్గొన్నారు.


జ్ఞాపికలు అందిస్తున్న భీమ్ యువత ప్రతినిధులు

ఎమ్మెల్యే రసమయికి మంత్రి కేటీఆర్ అభినందన

ఇల్లంతకుంట: శభాష్ రసమయన్న.. నిత్యం ఏదో ఒక కార్యక్రమం చేస్తూ తొలిపొద్దు పేరుతో ప్రజల్లోకి వెళ్తున్నారు. మీరు చేస్తున్న కార్యక్రమాలు చాలా బాగుంటున్నాయి. ఇతర ఎమ్మెల్యేలకు మీ కార్యక్రమాలు దిక్సూచిగా మారుతున్నాయని మంత్రి కేటీఆర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను అభినందించారు. మంత్రి కేటీఆర్ తన క్యాంపు కార్యాలయంలో ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి గ్రామానికి చెందిన 130 మంది వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మంగళవారం పార్టీలో చేరిన వారికి కండువాలు వేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కార్యకర్తలందరూ సైనికుల్లా పని చేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ సిద్దం వేణు, సెస్ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ శ్రీనాథ్‌గౌడ్, సర్పంచ్ వాణి, పీఏసీఎస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, వైస్‌చైర్మన్ తిరుపతి పాల్గొన్నారు.


పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి కేటీఆర్

సంక్షిప్త వార్తలు

జాతీయ అవార్డు గ్రహీతకు సన్మానం

ఎల్లారెడ్డిపేట: జాతీయ స్థాయి అవార్డు గ్రహీత ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ నేవూరి వెంకట్‌రెడ్డిని మంగళవారం స్థానిక పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వనం బొందయ్య, సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి నిధులమంజూరుపై హర్షం

ముస్తాబాద్: మండలంలోని నామాపూర్ డబుల్ బెడ్రూం కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరుపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. మంత్రి కేటీఆర్‌తో మాట్లాడి రూ.1.50 కోట్లు మంజూరు చేయించిన సర్పంచ్ వెల్మల విజయను మంగళవారం సన్మానించారు. కార్యక్రమంలో తాడెపు అనిల్, కొత్తపల్లి నారాయణ, ప్రమోద్‌రావు, సురేశ్, వకీలుద్దీన్, కుమార్, బాలచంద్రం, దేవేందర్, నవీన్, చందు, పవన్ పాల్గొన్నారు.

మార్క్‌ఫెడ్ డైరెక్టర్‌కు సన్మానం

కోనరావుపేట: రాష్ట్ర మార్క్‌ఫెడ్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన కోనరావుపేట సింగిల్‌విండో చైర్మన్ బండ నర్సయ్యను సింగిల్‌విండో డైరెక్టర్లు మంగళవారం సన్మానించారు. సింగిల్‌విండో వైస్‌చైర్మన్ అనుపాటి భూంరెడ్డి, డైరెక్టర్లు పల్లం సత్తయ్య, బానాపురం రంగారెడ్డి, రమేశ్‌రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో బాలు, ప్రభాకర్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, బాల్‌రెడ్డి, రామచంద్రం పాల్గొన్నారు. అలాగే వట్టిమల్ల యూత్ అధ్యక్షుడు జెట్టి విజయ్‌కుమార్, సభ్యులు గుండా వెంకటేశ్, దర్శనాల శేఖర్, సృజన్ సన్మానించారు.